

ప్రతీ పంచాయతీలో సోషల్ ఆడిట్

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18 వ విడత సామాజిక తనిఖీ 35 గ్రామ పంచాయతీలలో 2024-25 ఆర్థిక సంవత్సరం సంబంధించి ఉపాధి హామీ పథకంతో పాటు పంచాయతీ రాజ్,సోషల్ ఫారెస్ట్రీ, స్కూల్ ఎడ్యుకేషన్, హౌసింగ్ శాఖలకు 1604 పనులకు సంబంధించి 27.28 కోట్ల రూపాయలకు ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని ఎం పి డి ఓ బానోజీరావు తెలిపారు. వీటితో పాటు 35 గ్రామ పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కూడా ఆడిట్ నిర్వహించి తదనంతరం ప్రతి గ్రామ పంచాయతీల నందు గ్రామ సభలు నిర్వహించి తదుపరి మండల కార్యాలయం ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్, గోడౌన్ ఏర్పాటుకు కృషి

- రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట: వ్యవసాయ మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్, గోడౌన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మండలంలోని పి.ఎల్. పురం వద్ద ఉన్న వ్యవసాయం మార్కెట్ యార్డ్‌లో మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిటీ చైర్మన్‌గా దేవర సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా కంకిపాటి వెంకటేశ్వరరావు, 13 మంది డైరెక్టర్ల చేత హెూం మంత్రి అనిత ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి అనిత మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డ్ నాశనం అయిందన్నారు. గత ఎన్నికల్లో 44 వేల మెజార్టీతో గెలిపించారని, మెజార్టీ పెరిగేకొద్దీ బాధ్యత పెరిగిందన్నారు. పాయకరావుపేటలో ఒకవైపు వ్యవసాయం రంగం అభివృద్ధి చెందుతుండగా, మరోవైపు లక్షల కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వైసిపీ నాయకులు చేసిన తప్పులు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయని, చేసిన తప్పులకు జైలుకు వెళుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సింగపూర్ వెళ్ళి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తుంటే, జగన్ మోహన్ రెడ్డి మాత్రం తల్లి, చెల్లి మీద కోర్టుకు వెళ్ళి గెలిచానని ఆనంద పడుతున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, లాలం కాసినాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, మల్లపురెడ్డి రమాకుమారి, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కొక్కిరాపల్లి గ్రామాన్ని పంచాయితీగా విభజించాలి

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి మున్సిపాలిటీ నుండి 23వ వార్డు కొక్కిరాపల్లి గ్రామాన్ని పంచాయితీగా విభజించాలని కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ కోరారు. జరగబోయే కౌన్సిల్ సమావేశంలో తీరారి పెట్టవలసినదిగా కోరుతూ కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రి కమిటీ బృందానికి తెలియజేయాలని కోరారు. మా గ్రామ ప్రజలకు మేలు చేకూర్చాలని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

ఆసుపత్రి నిర్వహణలో మరింత మార్పు తీసుకొస్తా

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి ఎన్టీపీసీ అందించిన ఆధునిక అంబులెన్స్‌ను మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించగా, స్పీకర్ మాట్లాడారు. ఆసుపత్రిలో గతంలో కంటే ఇప్పుడు 80 శాతం మెరుగుదల కనిపిస్తోందని, మిగిలిన 20 శాతం కూడా పూర్తిగా మెరుగుపరిచి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్లీనింగ్ పట్ల తృప్తికరత లేకపోవడం గమనించామన్నారు. అయితే మిగిలిన అంశాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. హాస్పిటల్ కి కావలసిన అవసరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో 16 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా, విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో మార్పు తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వాహనాలు మిస్ కావడమే కొంతవరకు భద్రతా లోపాలకు కారణంగా పేర్కొన్నారు. ఇకపై నిర్వహించే రివ్యూ సమావేశాల్లో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సిబ్బందికి

స్పష్టం చేశారు. వేడినీటి సౌకర్యం, సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగానే ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డులు రావాలంటే వైద్యులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రూ.35 లక్షల వ్యయంతో అందించిన ఆధునిక అంబులెన్స్ సౌకర్యాలు అత్యాధునికంగా ఉండి అత్యవసర వైద్యం కోసం ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ హెచ్ఆర్ హెడ్ బి.పాత్ర, డీసీహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, ఏపీ ఎంఎటిడిసి ఈఈ అచ్చం నాయుడు, సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, ఆర్డీవో వీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాటి కాలువపై ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగించాలి

- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని గోపాలపట్నం వద్ద పాటి కాలువపై ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ మహేశ్వరావుని కలిసి కాలువపై ఉన్న ఆక్రమణలు తొలగిస్తే తాము సహకరిస్తామని తెలిపారు. కాలువ పొడవున ఆక్రమణలు ఉండగా ఒక ప్రదేశంలోనే కక్ష సాధింపు చర్యగా ఆక్రమణలు తొలగించారని తెలిపారు. కాలువలో పూడిక తీసే సమయంలో వచ్చే వ్యర్థాలు పొలం గట్టుపై కాకుండా ట్రాక్టర్ ద్వారా బయటికి తరలించేందుకు అవకాశం కల్పించాలని, ఖర్చులు తానే భరిస్తానని రైతు చెప్పిన పట్టించుకోలేదని తెలిపారు. కాలువలో మద్యం సీసాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని పక్కనే ఉన్న పొలంలో వేస్తే రైతు తీవ్రంగా ఇబ్బంది పడతారని తెలిపారు. గ్రామంలో గుడి వద్ద ఉన్న బెల్ట్ షాపు వద్ద మద్యం సేవించి, సీసాలను కాలువలో పడేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఉన్న బెల్ట్ షాపును తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ సర్వే చేయించి ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, సర్పంచ్ పన్నీరు పాపారావు, పులగల రాంబాబు, చక్రవర్తి, బోడపాటి గోవింద్, కాకాడ కృష్ణ, తిరపల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర - కే కోటపాడు: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే వాహన మిత్ర అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర ద్వారా 15000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వాహన మిత్ర నిధులు ఎందుకు విడుదల చేయలేదని దొరబాబు ప్రశ్నించారు. పోలీసులు ప్రైవేటు ఫైనాన్సు సంస్థల వేధింపులు ఆటో రంగ కార్మికులపై తీవ్రంగా ఉందన్నారు. ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే ఆటో అండ్ మోటార్ డ్రైవర్స్‌కి పిఎఫ్, ఈఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రమాదాల నియంత్రణ పేరుతో తీసుకువచ్చిన 2023 నూతన మోటార్ యాక్ట్‌లో సెక్షన్ 116 (1),(2)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి జీవనం లేకపోవడం వల్ల ఆటో రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలవకపోగా కఠినమైన చట్టాలు తీసుకొచ్చి మోటార్ డ్రైవర్స్‌కు ఉరితాళ్ళు బిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగష్టు నాలుగో తేదీన జరిగే ధర్నాలో ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు జి.దేవుడు బాబు, రెడ్డి అప్పలనాయుడు, కాసుబాబు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఏ.దేవుడు, దుర్గ నాయుడు, వెంకట్రావు, ఇల్లాకు రమణ పాల్గొన్నారు.

మరిడిమాంబ ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర- మునగపాక: మండలంలోని తోటాడ పంచాయతీ పరిధి,త్రిమూర్తుల ఆలయం సమీపంలో నిర్మించతలపెట్టిన శ్రీమరిడిమాంబ అమ్మవారి ఆలయానికి మొదటి విరాళంగా గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు రూ.25 వేలను కమిటీకి అందజేశారు. ఈ మేరకు కుటుంబ సభ్యులతో కలిసి ఈ మొత్తాన్ని గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం పూర్తిగా దెబ్బతినడంతో నూతనంగా నిర్మించాలని రెండు గ్రామాల పెద్దలు నిర్ణయించిన నేపథ్యంలో దాతల నుంచి విరాళాలను సేకరించాలని నిర్ణయించిన సందర్భంలో మొదటి విరాళాన్ని తాము అందజేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. వచ్చే అమ్మవారి పండగ నాటికి ఆలయం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పి-4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయరాదు

విశాలాంధ్ర - యస్.రాయవరం: పి-4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయకూడదని ఏ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కర్రీ ధర్మారావు అన్నారు .బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలకు వెళ్లి ఏపీటీఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనియన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇటీవల బదిలీయైన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని అన్నారు. దీని మీద జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని కోరారు 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయడంతో పాటు 30 శాతం మధ్యంతర భృతి ఐ ఆర్ ప్రకటించాలని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్ డిఏలు చెల్లించాలన్నారు. హై స్కూల్ ప్లస్‌లో ఉపాధ్యాయులను నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు ఇచ్చిన ధర్నాకు ఆగస్టు 2న విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు సునీల్, సెక్రెటరీ శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ గోవిందరావు ,రమేష్, సత్యనారాయణ, కే .శ్రీనివాసరావు, సింహాచలం, కనకరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పు గల్లీలను పారిశ్రామికవాడకు కేటాయించొద్దు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకను ఆనుకొని ఉన్న ఉప్పు గల్లీలను పారిశ్రామిక వాడకు కేటాయించొద్దని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉప్పు గల్లీ భూములు 166.15 ఎకరాలు భూములను ఏపీఐఐసీ పారిశ్రామికవాడకు కోసం కేటాయించి, భూ బధలాయింపు చెయ్యాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం పూడిమడక మత్స్యకారు నాయకులు డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కు అభ్యంతరాలు తెలియపరచి ఫిర్యాదు చేశారు. పూడిమడక ఉప్పు గల్లీలపై అనేకవందల మంది ఉప్పు రైతులు, ఉప్పు కార్మికులు, మత్స్యకారులు ఆధారపడి జీవించారని, అలాగే ఉప్పుటేరుపై ఆధారపడి అనేక వందలమంది మత్స్యకార్లు ఉప్పుటేరులో వేటచేసుకుని జీవించారన్నారు. అధిక జనాభా కల్గిన పూడిమడక ప్రజలు యొక్క అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా 166 ఎకరాలు ప్రభుత్వ భూములను ఎలా బధాలయిస్తారని ప్రశ్నించారు. గ్రామంలో ఎటువంటి దండోరా వేయకుండానే వేసినట్లు ప్రకటన చేయడాన్ని కూడా పూర్తిగా వ్యతిరేకస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చోడిపల్లి అప్పారావు (మాజీ ఉప సర్పంచ్), మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, వాసుపల్లి పద్మశ్రీనివారావు (వైస్ ఎంపీపీ), మేరుగు నిర్మల చినరాజులు (మాజీ ఎంపీటీసీ), చేపల శ్రీరాములు (కో ఎంపిటిసి), మేరుగు వసంతరావు, సూరడ పోలయ్య, మేరుగు రమణబాబు తదితరులు ఉన్నారు.

గోప్యంగా దేవాదాయ శాఖ భూముల వేలంపాట

- ముందస్తు సమాచారం లేకపోవడంతో గ్రామస్తుల ఆగ్రహం
- చేసేది లేక ప్రజల సమక్షంలో పాట వాయిదా

విశాలాంధ్ర - కశింకోట: మండల కేంద్రమైన కశింకోట వేణుగోపాల స్వామి ఆలయ భూములకు సంబంధించి శిస్తు నిమిత్తం మంగళవారం వేలం పాట గోప్యంగా నిర్వహించేందుకు ఆలయ ఈవో సత్యనారాయణమూర్తి ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న కౌలు రైతులు, గ్రామస్థులు వేణుగోపాల స్వామి ఆలయం వద్దకు చేరుకొని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా వేలంపాట ఎలా నిర్వహించారని ప్రశ్నించారు. కనీసం గ్రామంలో దండోరా కూడా వేయకుండా గోప్యంగా పాట నిర్వహించాల్సిన అవసరం ఏముందని వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించి సుమారు 18.6 ఎకరాల భూమి ఉంది. సమయం పూర్తి కావడంతో మరలా పాత వ్యక్తులకే కట్టబెట్టాలనే ఆలోచనలో వేలం పాట నిర్వహి స్తున్నారని అక్కడకు వచ్చిన రైతులు వాపోయారు. కాగా రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వేలం పాటను వాయిదా వేశారు. ఇప్పుడైనా వేలం పాట విషయంపై రైతులకు, గ్రామస్థులకు సమాచారం ఇవ్వడానికి దండోరా వేయించాలని. ఆ తర్వాత ఉన్నతాధికారుల సమక్షంలో వేలం పాట నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన బొడ్డేడ

విశాలాంధ్ర- మునగపాక: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మర్యాదగాపూర్వకంగా కలిశారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - సబ్బవరం: సబ్బవరం మండలంలోని రాయిపుర అగ్రహారం, బంగారంపాలం, ఆరిపాక పంచాయతీలలో 1 కోటి 12 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, బీటీ రోడ్లు, సిసి డ్రైన్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినగాడి నుండి వేప గుంట వరకు తారు రోడ్డు అలాగే అసకపల్లి నుండి లంకెలపాలెం వరకు తారు రోడ్డు అలాగే ఆరిపాక నుండి మార్టైన్ యూనివర్సిటీ వరకు ఏడు కోట్లు నిధులతో తారు రోడ్డు వేస్తారని తెలిపారు. అలాగే మండలంలోని పలు బిటి రోడ్లు అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రీ కనకరాజు, సీనియర్ నాయకులు ఇందల రమణ, మిడతాడ పలు మ లంకెలపాలెం హేలక్ష్మి నాయుడు, బలిరెడ్డి రామకృష్ణ, మండలం వైస్ ఎంపీపీ ఝాన్సీ రాము, ఎంపిటిసి బైలపూడి దేముడు బాబు, బంతి కోళ్ల పద్మ, సర్పంచులు, బోకం సోమి నాయుడు, కర్రీ నరసింగరావు, వడాల వెంకటరమణ, దాడి లావణ్య కన్నమనాయుడు, పాలిశెట్టి పార్వతమ్మ, ఆకులు గణేష్, పిల్లల అప్పలనాయుడు, గొర్లి కుమార స్వామి, ఎంపీటీసీ సింగంపల్లి శ్రీనివాసరావు, కంచిపాటి రాంబాబు, రాపేటి అరుణ రాము, దొడ్డి సూర్య ప్రకాశరావు, టి.శేఖర్ జట్టి అప్పలరాజు, పల్లి మంగరాజు, కాళ్ల శ్రీను, ఆడారి వెంకట్, నాగరాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తలు రేసుగుర్రాల్లాంటి వారు: ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - వి.మాడుగుల: జనసేన కార్యకర్తలు రేసుగుర్రాల వంటి వారిని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి అన్నారు. బుధవారం మాడుగుల మండలం ఎం.కోటపాడు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా జనసేన పార్టీకి చెందిన పిల్ల నాయుడుతో ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాయపురెడ్డి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఏడాది క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ గెలుపుకు కష్టపడిన విధానం తాను గుర్తించానని, అందుకనే మాడుగుల మండలంలో గల ఎనిమిది వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఐదు సంఘాలను జనసేన పార్టీకి కేటాయించామని చెప్పారు. ఇదే స్ఫూర్తితో కొద్ది నెలల్లో రాబోవు ఎన్నికలలో నియోజకవర్గంలో గల అన్ని స్థానాలను మనమంతా కలిసి కైవసం చేసుకోవాలన్నారు. ఈ విధంగా కూటమి ఆధిపత్యాన్ని ప్రత్యర్థి వర్గాలకు తెలియజేయాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను ఆచరణలోకి చేసి చూపించే బండారు సత్యనారాయణమూర్తి వంటి వ్యక్తి ఇక్కడ స్వాతంత్ర సభ్యులుగా దొరకడం అదృష్టమన్నారు.

పిఎసిఎస్ ద్వారా రుణాలు పొందిన పలువురికి వాటిని పంపిణీ చేశారు. చివరిగా గత 30 ఏళ్ల నుండి అక్కడ కార్యదర్శిగా పనిచేస్తున్న లక్ష్మణరావు అనే వ్యక్తికి ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దు

విశాలాంధ్ర - నక్కపల్లి: బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయవద్దని ఆగష్టు 6వ తేదీన నక్కపల్లిలో జరపతలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని కోరుతూ బుధవారం మండలంలో రాజయ్య పేట గ్రామంలో మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణానికి, ప్రజలు అనారోగ్యాలకు, మత్స్యకారుల జీవనోపాధికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని, ఆగష్టు ఆరొవ తేదీన నక్కపల్లిలో జరపతలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు, మత్స్యకారులు వ్యతిరేకిస్తున్న బల్క్ డ్రగ్స్ పార్క్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్ బాబు, జీ.సోమేశ్వరరావు, ఎరిపల్లి నాగేష్, పిక్కి తాతీలు, కోడా కాశీరావు, సి.హెచ్.కాశీ, బి.అప్పలరాజు, నరేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు యూరి'యాతన'

- నల్ల బజారుకు తరలిస్తూ ... కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు
- అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్

విశాలాంధ్ర - చోడవరం: ఎరువులు విత్తనాలు కల్తీతో పాటు నల్ల బజారుకు తరలిస్తూ, కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ, అధిక ధరలకు విక్రయిస్తూ అన్నదాత బతుకులతో ఆటలాడుతున్నారని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు బుధవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే ప్రైవేటు వ్యాపారుల చర్యలతో అన్నదాతలను యూరి'యాతన' వెంటాడుతోందని తెలిపారు. ఎరువులు విత్తనాలు వ్యాపారులను నియంత్రణ చేసే వ్యవసాయ అధికార యంత్రాంగం,వ్యాపారులు ఇచ్చే లంచాలతో మొద్దు నిద్ర నటిస్తుండడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు యూరియా కోసం ప్రైవేటు దుకాణాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రతీ ఏడాది వ్యవసాయ గణాంకాల ప్రకారం ఏ పంట ఏ మేర సాగవుతుందో, వాటికి కావలసిన వ్యవసాయాధికారిక ఎరువుల లెక్కలు ఏమవుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ప్రతి ఏడాది ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాలు పెరుగుతున్నాయే తప్ప రైతాంగానికి కావలసిన సమయంలో, వ్యవసాయాధికారుల సహకారంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా అధిక ధరలకు అమ్ముతూ యదేచ్ఛగా అన్నదాతలను అప్పుల పాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఏడాదికేడాది పెట్టుబడి ఖర్చులు మితిమీరి పెరుగుతుండడంతో వ్యవసాయదారులు కూలీలుగా మారుతున్నారని తెలిపారు. ప్రభుత్వము, పాలకులు వ్యవసాయాధికారులు ఇదే విధానం కొనసాగిస్తే కొద్ది రోజుల్లో వ్యవసాయం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు నల్ల బజారులో అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్సులు రద్దు చేస్తే తప్ప అన్నదాత కన్నీళ్లు ఆగవని కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి స్పష్టం చేశారు.

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన సదస్సున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ మహిళ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. రాములమ్మ హాజరై మాట్లాడారు. బలవంతపు క్రమ, లైంగిక దోపిడీ, ఆన్లైన్ మోసాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి నేర కార్యకలాపాలకు బలవంతం చేయడం కోసం మానవ అక్రమ రవాణా జరుగుతోందని పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణాలను అంతం చేయడానికి కఠినమైన చట్టాలను, దర్యాప్తును నిర్వహిస్తున్నామని అక్రమ రవాణా నెట్వర్కును గుర్తించి విచ్ఛిన్నం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.స్వాతి మనోజ్ కుమార్ మాట్లాడుతూ 2013లో ఐక్యరాజ్యసమితి మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం జూలై 30న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవాలని ఆమోదించిందని 'మానవ అక్రమ రవాణా. వ్యవస్థీకృత నేరం - దోపిడీని అంతం చేయండి" 2025 థీమ్‌తో కళాశాలలో అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.స్వాతి మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్ మురళీధర్, ఎన్.ఎస్.ఎస్ పి.ఓలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్న బెల్టు షాపులు

విశాలాంధ్ర - కే కోటపాడు: గ్రామాల్లో కల్లుగీత కార్మికుల ఉపాధిని బెల్ట్ షాపులు దెబ్బతీస్తున్నాయని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర దేవుడు ఆరోపించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలో ఉన్న బ్రాందీ బెల్ట్ షాపులు వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ గీత కార్మికులు స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి రీ సర్వే హెడ్డి టి కే త్రిమూర్తులు కు ఈ క్రింది డిమాండ్స్ పై వినతి పత్రం అందించారు. మండలంలో దాలివలస, పెంద్రంగి, గొండిపాలెం, ఆర్ వై అగ్రహారం తదితర గ్రామాల్లో 8 నుండి 12 లక్షల వరకు బ్రాందీ బెల్ట్ షాపులు వేలం ద్వారా అమ్మకాలు కొనసాగిస్తున్నారని అన్నారు . దీనితో కల్లు గీ త కార్మికుల కు ఉపాధి లేకుండా పోతుందని, కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వయంగా ముఖ్యమంత్రి గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు అన్నారు . అయినా అనేక గ్రామాల్లో పంచాయతీల వేలంద్వారా బ్రాందీ బెల్ట్ షాపులు గుడి బడి తేడా లేకుండా రాత్రి పగలు అమ్మకాలు కొనసాగిస్తున్నారని అన్నారు . కల్లుగీత కార్మికులకు తక్షణమే బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని , తాటికల్లు ద్వారా నీరా పరిశ్రమ ఏర్పాటు చేయాలని, తాటి బెల్లం పరిశ్రమలు స్థాపించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు, శెట్టి రమణ , కండి పల్లి సహదేవుడు, గీత కార్మికులు అప్పలరాజు, శ్రీనివాసరావు, మహాలక్ష్మి, దేవునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కలప చెట్లు వేలం పాటను అడ్డుకున్న ఆయకట్టు రైతులు

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని అయ్యన్నపాలెం పంచాయతీకి చెందిన భూదేవి చెరువు గర్భంలో గల కలప చెట్లు వేలంపాటను ఆయకట్టు రైతులు బుధవారం అడ్డుకున్నారు.దీనికి సంబంధించిన వివరాలు ఆయకట్టు రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన భూదేవి చెరువు గర్భం సుమారు 136 ఎకరాలు ఉంది. ఈ చెరువు నీరు అయ్యన్న పాలెం, బోదువలస, ఎల్లుప్పి, గుల్లేపల్లి పంచాయితీలకు చెందిన సుమారు 500 ఎకరాల ఆయకట్టు పంట పొలాలకు నీరు అందుతుందని, సుమారు రెండువేల మంది ఆయకట్టు రైతులు ఉన్నారు. అయితే ఇటీవల అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన పెద్దలు,ఆయకట్టు రైతులు తమ పంచాయతీ రెవెన్యూ పరిధిలో బూదేవి చెరువు ఉందని చెరువు గర్భంలో ఉన్న కలప, చేపలు పెంపకం నుండి వచ్చినఆదాయం తమ పంచాయతీకి చెందుతుందని, మర్రిపాలెం గ్రామానికి చెందిన రైతులకు ఇవ్వబోమని అయ్యన్న పాలెం ఆయుకట్టు రైతులు ప్రకటన చేయడంతో, ఆగ్రహానికి గురయిన మర్రిపాలెం కు చెందిన ఆయకట్టు రైతులు ఈ వేలంపాటను బుధవారం అడ్డుకున్నారు. వేలంపాటకు మండల ఈ ఓ ఆర్ డి చైతన్య హాజరయ్యారు ఆమెతో పాటు స్థానిక సీఐ జి.రామచంద్రరావు ఎస్ఐ పి. సింహాచలం పోలీస్ సిబ్బంది కూడా హాజరయ్యారు. పంచాయతీ సర్పంచ్ కూడా వేలంపట్ల పాల్గొన్నారు వాటా లేదని ఆయన రైతులు చెప్పడంతో వారు ఆగ్రహానికి గురై వేలంపాటను బుధవారం అడ్డుకున్నారు పోలీసులకు ఆయకట్టు రైతులకు మధ్య తీవ్రమైన ఉద్రిక్తత నెలకొంది ఈ సందర్భంగా మర్రిపాలెం గ్రామానికి ప్రయత్నం మాట్లాడుతూ భూదేవి చెరువు గర్భం లో గల కలప చెట్లు నుండి వచ్చిన ఆదాయం చేపలు పెంపకం నుండి వచ్చిన ఆదాయం తమ పూర్వీకుల నుండి ఆయన పొలం పంచాయతీకి రెండు వారాలు మర్రిపాలెం చందు నాయక రైతులకు ఒక కోట చొప్పున వంపకం చేసుకుంటున్నామని ఆయా గ్రామాల రైతుల పంట పొలాలకు సంబంధించిన అభివృద్ధికి సంబంధించిన పనులు చేపడుతున్నట్లు వారి స్పష్టం చేశారు అయితే ఇటీవల గ్రామ పెద్దలు రాజకీయ నాయకుల జోక్యం చేసుకొని వేలంపాటను నిబంధనలకు విరుద్ధంగా చేపట్టాపడుతున్నట్లు ఆరోపించారు ఈ వేలంపాట భూదేవి చెరువు సాగునీటి సంఘం ఆధ్వర్యంలో జరగాలని వారు డిమాండ్ చేశారు నిబంధనలకు విరుద్ధంగా వేలంపాట వేయడం వలన తాము వేలం స్పష్టం చేశారు దీంతో పోలీసులు భయపట్టి రైతుల మధ్య వాగ్వాదం నెలకొంది దీంతో ఈ భూదేవి చెరువు గర్భంలో గల కలప చెట్లు వేలం పాట ఆగస్టు 13 కు వాయిదా వేస్తున్నట్లు చైతన్య ప్రకటన చేశారు దీంతో మర్రిపాలెం బుధ చెరువు ఆ యొక్క రైతులు శాంతించారు నిబంధనల ప్రకారం చెరువు లోపల కలపను వేలం పాట వేయాలని వచ్చిన ఆదాయాన్ని ఎన్నపాలెం పంచాయతీకి రెండు వాటాలు మర్రిపాలెం 1 రైతులకు ఒక మాట చొప్పున వంపకం చేసి ఆ రైతులకు వంట పొలాలకు మేలు జరిగేలా అభివృద్ధి పనులకు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భూదేవి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు దొగ్గ కనక చంద్రశేఖర నాయుడు,ఉపాధ్యక్షులు బల్లిన చంద్రరావు, డైరెక్టర్లు కర్రీ రాంబాబు,దొగ్గ రామకృష్ణ, అమరపిన్ని నరసింగరావు, బంధం అప్పలస్వామి, గ్రామ రైతులు తుంపాల శివ,తుంపాల కోటేశ్వరరావు,పొంతపల్లి అప్పలరాజు, ఉగ్గిన గంగు నాయుడు,అల్లం రామనాయుడు,పలువురు మహిళలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మండల టీడీపీ అధ్యక్షునిగా సన్యాసిరావు, కార్యదర్శిగా రమేష్

నందారపు సన్యాసిరావు

పుప్పాల రమేష్

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నందారపు సన్యాసిరావు, కార్యదర్శిగా పుప్పాల రమేష్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రకటించారు. మండలంలోని ఒమ్మలి గ్రామానికి చెందిన సన్యాసిరావు చిన్ననాటి నుండి నాయకత్వం లక్షణాలు కలిగిన వ్యక్తి. అదే స్ఫూర్తితో తెలుగుదేశం ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ ఆ పార్టీకి అమితమైన సేవలు అందించారు. అప్పటిలో ఆయన సేవలు గుర్తించిన నాయకత్వం మండల ప్రచార కార్యదర్శిగా, మండల యువజన అధ్యక్షుడిగా, మండల ప్రధాన కార్యదర్శిగా పలు బాధ్యతలు ఆ పదవులన్నింటికీ తగిన న్యాయం చేయడంతో పాటు ఆయన గ్రామానికి సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టి గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ప్రస్తుతం ఆయన సేవలు గుర్తించిన స్థానిక శాసనసభ్యులు పార్టీ మండల అధ్యక్షునిగా నియమించారు. అదే విధంగా కార్యదర్శిగా ఎంపికైన పుప్పాల రమేష్ నిబద్ధత కలిగిన ఒక రాజకీయ కుటుంబం నుండి వచ్చారు. రమేష్ తండ్రి అప్పలరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో కొనసాగుతూ పలు పదవులు అలంకరించారు. ప్రస్తుతం మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. రమేష్ తల్లి పుప్పాల సరోజిని గతంలో జడ్పీటీసీగా చేశారు. రమేష్ అన్న లక్ష్మీనారాయణ ప్రస్తుతం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రమేష్ ప్రస్తుతం క్లస్టర్‌గా పనిచేస్తున్నారు. ఈయన పనితనం చూసి స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పార్టీ మండల కార్యదర్శిగా నియమించారు. వీరి నియామకం పట్ల నాయకులు అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేవుడు, బుద్దాల రమణ, జెర్రిపోతుల సూర్యనారాయణ, మరువాడ ఈశ్వరరావు, వద్దాది రంజిత్, సిహెచ్‌టీ.మూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి సర్కారు లక్ష్యం

విశాలాంధ్ర-మునగపాక: మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి సర్కారు లక్ష్యమని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం అన్నారు.స్థానిక దళితవాడలో "సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతీ హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.3వేల రూపాయలు ఉన్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ 4 వేల రూపాయలకు పెంచారని అన్నారు.ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పిన హామీని దీపం పథకం ద్వారా అమలు చేశారని అన్నారు.ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్ ప్రయాణం అమలు చేసేవిధంగా అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని అన్నారు.ఎన్నికల హామీలను రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నా అమలు చేసేవిధంగా కూటమి సర్కార్ ఉందని అన్నారు.కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డులో చితకబాది పిచ్చోన్ని చేసి చంపేసిన ఘనత వైసిపికే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ,171 బూత్ కన్వీనర్ పెన్నాడ నరసింహారావు, తంబారిక సాంబశివ,డొక్కా బోగేష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఎఫ్‌ఆర్‌ఎస్ సిస్టం కొనసాగించాలి

విశాలాంధ్ర. సబ్బవరం: మండలంలోని సబ్బవరం ఎస్టీ బాలుర వసతి గృహంలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం యాక్సెస్ కల్పించాలని కోరుతూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కు వినతి పత్రాన్ని విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ బాలురు వసతి గృహంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం యాక్సెస్ అను కారణంగా సబ్బవరం ఎస్టి వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులను అనకాపల్లి మరియు

గాలి భీమవరం లో ఉన్నటువంటి ఎస్టి హాస్టళ్లకు తరలించే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ రెండు హాస్టళ్లకు తమ కు తరలిస్తే తాము కళాశాలకు అనుకున్న సమయానికి వెళ్ళలేమని బస్సు సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేసారు. అలానే గాలి భీమవరం మెయిన్ రోడ్డు నుండి హాస్టల్ కి సుమారు మూడు కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్ళవలసి వస్తుందని, భోజనానికి ఇబ్బంది కలుగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉంటున్న సబ్బవరం ఎస్టీ బాలుర వసతి గృహానికి ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం యాక్సెస్ ను కల్పించి సబ్బవరం ఎస్టి వసతి గృహంలో తమను కొనసాగించే విధంగా చూడాలని కోరారు.

సీబీఎస్ఈ క్లస్టర్ -7 వాలీబాల్ పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈ నెల 26వ తేది నుండి 29వ తేదీ వరకు హైదరాబాద్ నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ లో నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ -7 వాలీబాల్ అండర్ -14 బాలుర విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి వెండి పతకాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన కోచ్ లు విజయ్, దుర్గాప్రసాద్ లను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అవర్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల మండలం ఘాట్ రోడ్ జంక్షన్ వద్ద బుధవారం గ్రీన్ యాపిల్ ఫ్యామిలీ రెస్టారెంట్, దాబాను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. రెస్టారెంట్ యాజమానులైన గుడ్డేటి శ్రీనివాస్, కనిరెడ్డి సన్యాసిరావులతో రెస్టారెంట్ ఏవిధంగా నడిపితే మంచి పేరు వస్తుందో తెలియజేశారు. రెస్టారెంట్‌తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఉండూరు దేవుడు, నందారపు సన్యాసిరావు, బుద్దాల రమణ, జెర్రిపోతుల సూర్యనారాయణ, మజ్జి లక్ష్మీరావు, వల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని పైడివాడ అగ్రహారం నుండి అనకాపల్లి మండలం కోడూరు లో ఏర్పాటు చేస్తున్న ఏపీఐఐసీ ఆటోనగర్ పార్కు కు నిర్మిస్తున్న వంద అడుగుల రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, ఏపీ ఆయిల్ సీడ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఏపీఐఐసీ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. పైడివాడ అగ్రహారం గ్రామానికి చెందిన బొబ్బరి సత్య రావు, తాతారావు, శ్రీను, అప్పారావు,సూరిబాబు, చినబాబు కుటుంబ సభ్యులకు కోడూరు రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ ఒకటి లో ఎకరా 86 సెంట్లు భూమి పోయిందని వారికి 4 సి రెవిన్యూ రికార్డు లలో పేర్లు నమోదయ్యాయని,వారికి నష్ట పరిహారం గాని,టీడిఆర్ బాండ్లు గాని వెంటనే చెల్లించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బొబ్బరి సత్య రావు,తాతారావు కుటుంబీకులు ఈ పనులను అడ్డుకున్నారు. ల్యాండ్ పూలింగ్ లో ఆటో నగర్ పార్కు లో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 30 లక్షలు చొప్పున పరిహారం ఇచ్చారని, ఆ భూముల్లో రోడ్డు నిర్మిస్తున్న తమకు పరిహారం ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నించారు. తమకు పరిహారం ఇవ్వకుంటే రోడ్డు పనులనుఅడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గండి ముత్యాల నాయుడు,బలిరెడ్డి అప్పారావు, దాసరి వెంకటరమణ, బొబ్బరి కన్నారావు, బర్ల రమణ కోరాడ శ్రీనివాసరావు, రెడ్డి దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో ఉమ్మలాడ గ్రామ ప్రధాన రహదారి నేషనల్ హైవే నుండి గ్రామంలోకి వెళ్లి రోడ్డు గోతులమయం అవ్వడంతో దీనిని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు మొల్లేటి ఆనంద్ ప్రోత్సాహంతో కూటమి నాయకులు గ్రామస్తుల ఆర్థిక సహాయంతో బుధవారం నేషనల్ హైవే నుండి ఆర్చ్ వరకు బీటీ రోడ్డు వేయడం జరిగింది.ఈ యొక్క రోడ్డును మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా ముహూర్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొల్లేటినారాయణరావు,టిడిపి నాయకులు సూరిశెట్టి శివాజీ,జనసేన నాయకులు పల్లి నర్సింగరావు,బిజెపి అధ్యక్షుడు మొల్లేటి జగదీష్,మొల్లేటి వాసు,సతివాడ శ్రీనివాసరావు,మొల్లేటి భాస్కర్,మద్దాల గణేష్,కొణతాల సతీష్,మొల్లేటి శ్యామ్,కోయిలాడ దశావతారం,పోలమరశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు